
andhrajyothy.com శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 ; కనిష్ఠం 17.4

# ఆంధ్రజ్యోతి



## నిజామాబాద్
జిల్లా వార్తలు

5

ఆదివారం 9 మార్చి 2025

## రంజాన్ వేళలు

ఆదివారం
ఇఫ్తార్ : సా.6.30

సోమవారం
సహర్ : ఉ.5.06

నీ ప్రభువు పవిత్రతను కాపాడుతూ, కొనియాడుతూ స్తుతిస్తూ ఉండు. సాష్టాంగపడేవారిలో చేరిపో నిశ్చయమైనది (మరణం) వచ్చేవరకూ నీ ప్రభువును ఆరాధిస్తూ ఉండు






● జింకల సంచారం

# ఎకో టూరిజం ప్రతిపాదనలకే పరిమితం!

- ఎస్సారెస్పీ వద్ద పర్యాటకంపై పట్టింపు కరువు
- గత ప్రభుత్వ హయాంలో బ్యాక్ వాటర్ తీర ప్రాంతంలో ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు
- ఇప్పటి వరకు అనుమతులు లేవు
- బ్యాక్ వాటర్‌కు ప్రతీ సంవత్సరం విదేశీ పక్షులు
- ఫ్లెమింగ్స్ పెలికాన్స్ రాకతో పెరుగుతున్న పర్యాటకులు
- అభివృద్ధి చేస్తే పర్యాటకంగా మారనున్న ఎస్సారెస్పీ తీర ప్రాంతం

నిజామాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తీర ప్రాంతంలో ఎకోటూరిజం ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైంది. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కావాల్సిన ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌ను పట్టించుకోవడం లేదు. విదేశీ పక్షులతో పాటు వన్యప్రాణులు ఎన్నో సంచరించే ఈ ప్రాంతంపై దృష్టి పెట్టడం లేదు. ఎకో టూరిజం ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రతిపాదనలు చేసినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. ముంపు గ్రామాల పరిధిలో రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు ఎకో టూరిజం చేపట్టి పర్యాటకుల కోసం వాచ్ టవర్‌తో పాటు గెస్ట్‌హౌజ్‌ల నిర్మాణానికి కొన్ని ప్రతిపాదనలు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. రాష్ట్రంలో ఇతర ప్రాజెక్టులతో పోలిస్తే అతిపెద్ద ప్రాజెక్టుగా పేరుగాంచిన ఎస్సారెస్పీ పరిధిలో పర్యాటకులను ఆకర్షించే విధంగా కనీస వసతులు లేవు. ప్రాజెక్టు పరిధిలో బోటింగ్ కూడా లేదు. ప్రతీ సంవత్సరం ప్రాజెక్టు నిండుతున్నా పర్యాటక అభివృద్ధికి మాత్రం ఎలాంటి చర్యలను చేపట్టడం లేదు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు ఎవరూ దృష్టి పెట్టలేదు.

### ఉమ్మడి రాష్ట్ర హయాంలో ప్రాజెక్టు దిగువన పార్క్

ఉమ్మడి రాష్ట్ర హయాంలో ప్రాజెక్టు దిగువన ఒక పార్క్ నిర్మాణం చేపట్టారు. అది కూడా ప్రస్తుతం పనిచేయడం లేదు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ త్రివేణి సంగమం కందకుర్తి వరకు ఉంటుంది. సుమారు 50 కిలోమీటర్ల విస్తీర్ణంలో నీళ్లు ఉంటాయి. పక్కనే ఉన్న నిర్మల్ జిల్లాను కలుపుకొని ఎక్కువ మొత్తం విస్తీర్ణంలో నీళ్లు ఉన్నాయి. ఈ రెండు జిల్లాల పరిధిలో పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు. ప్రాజెక్టు మధ్యన ఐలాండ్‌లో టూరిస్ట్‌గా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వెంట పలు దేవాలయాలు ఉన్నాయి. తుంగిని, బినోల, కందకుర్తితో పాటు బాసర ప్రముఖ దేవాలయం ఉంది. వీటి వెంట అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా ఇప్పటి వరకు ఎలాంటి ఏర్పాట్లను చేయలేదు. శ్రీరాంసాగర్ నుంచి బోటింగ్ ఏర్పాటు చేస్తే బాసర వరకు వచ్చి వెళ్లే విధంగా సంవత్సరంలో 9 నెలల పాటు నీళ్లు ఉండే అవకాశం ఉన్నా టూరిజంకు సంబంధించి ఎలాంటి ప్రాజెక్టులను చేపట్టలేదు. నాగార్జున సాగర్‌తో పాటు ఇతర ప్రాజెక్టుల వద్ద టూరిజం కోసం ఎన్నో ఏర్పాట్లు చేశారు. ఎస్సారెస్పీ పరిధిలో మాత్రం ఎలాంటివి ఏర్పాట్లు చేయలేదు.

**గోదావరి నదిపై ఎస్సారెస్పీ నిర్మాణం..**

గోదావరి నదిపై ఉత్తర తెలంగాణ ప్రజలు, రైతుల కోసం ఎస్సారెస్పీని చేపట్టారు. 1983లో జాతికి అంకితం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేశారు. ఈ ప్రాజెక్టును 1963లో అప్పటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేయగా 1983లో జాతికి అంకితం చేశారు. ప్రాజెక్టును 112టీఎంసీల కెపాసిటీతో డిజైన్ చేయగా ప్రస్తుతం సిల్ట్ చేరి సామర్థ్యం తగ్గిపోయింది. ఈ ప్రాజెక్టు 80 టీఎం సీలకే పరిమితమైంది. ప్రాజెక్టు నిర్మాణం అయినప్పటి నుంచి నాలుగు దఫాలు మినహా అన్నిసార్లు ప్రాజెక్టు నిండింది. గేట్లను ఎత్తి దిగువ కు నీటిని విడుదల చేశారు.

### ఏటా విదేశీ పక్షుల సంచారం

ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వెంట ప్రతీ సంవత్సరం విదేశీ పక్షులు ఫ్లెమ్మింగ్, పెలికాన్స్ ఎక్కువగా వస్తున్నాయి. మార్చి చివరి నుంచి జూన్ వరకు ఈ పక్షులు ఎస్సా రెస్పీ బ్యాక్ వాటర్‌కు వస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ఈపక్షులు ఇక్కడే సుమారు మూడు నుంచి నాలుగు నెలల వరకు ఉంటాయి. వీటితో పాటు జింకలు, ఇతర వన్యప్రాణులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయి. నీళ్లులేని సమయంలో బ్యాక్ వాటర్ వెంట తిరిగే ఈ వన్యప్రాణులతో పాటు అరుదైన పక్షులు వర్షాకాలం మొదలు కాగానే ఇతర ప్రాంతాలకు వలసపోతున్నాయి. వీటిని చూసేందుకు ప్రతీ సంవత్సరం ఈ మూడు నాలుగు నెలలు జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లా వాసులు కూడా వచ్చి వెళ్తున్నారు. విదేశీ పక్షులతో పాటు జంతువులు కనువిందు చేయడంతో పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశం ఉండటంతో అటవీ శాఖ అధికారులు దృష్టి పెట్టారు. ఈ నాలుగు నెలలు ప్రాజెక్టు వెంట నిఘా పెట్టడంతో పాటు వణ్యప్రాణి సంరక్షణ చేపడుతున్నారు. విదేశాల నుంచి వచ్చే పక్షులకు హాని కలుగకుండా చూస్తున్నారు. ప్రతీ సంవత్సరం ఈ పక్షులతో పాటు వన్యప్రాణులు వస్తుండటంతో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. గత ప్రభుత్వం హయాంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఇకో టూరిజం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. బ్యాక్ వాటర్ వెంట జీజీ నడ్కుడ, చిన్నయానం, నూత్‌పల్లి, తుంగిని, బినోల వరకు పలు నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద వీటిని చేపట్టేందుకు సిద్ధమయ్యారు. సుమారు 4కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఈ ప్రాంతాల్లో వాచ్‌టవర్‌లు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రిపూట బస చేసే విధంగా గెస్ట్‌హౌజ్‌ల నిర్మాణాన్ని కూడా చేపట్టాలని నిర్ణయించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి బ్యాక్ వాటర్ వెంట తిరిగేందుకు అవసరమైన వసతులు కల్పించేందుకు నిర్ణయించారు. ఈ గ్రామాలతో పాటు ముంపు గ్రామాలను కలుపుతూ రోడ్ నెట్‌వర్క్‌ను డెవలప్‌మెంట్ చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈజీఎస్‌తో పాటు ఇతర పథకాలను అనుసంధానం చేసి ఈ రోడ్ల నిర్మాణం చేపడితే వాహనాలు వెళ్లేందుకు ఉపయోగపడుతాయని భావించారు. గత ప్రభుత్వం చివరలో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యాటక శాఖ మంత్రిగా ఉండటం వల్ల పలువురు జిల్లా నేతలు కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఒక దఫా అధికారులతో సమీక్షించినా ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మార్చి చివరి నుంచి జూన్ వరకు ఎక్కువగా పర్యాటకులు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉండటం వల్ల ఎకో టూరిజం కింద అభివృద్ధి చేస్తే అందరికి ఉపయోగపడు తుందని ఈ ప్రాంత వాసులు భావిస్తున్నారు. ప్రభుత్వం దృష్టిపెడితే ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వెంట పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంది.



● బ్యాక్ వాటర్ తీర ప్రాంతంలో పక్షుల సంచారం

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు
- రూ.10లక్షల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజవెంకటరెడ్డి



మాట్లాడుతున్న ఏసీపీ

8

## అమ్రాద్ తండాలో రేషన్ షాప్ వద్ద ఘర్షణ

- ముగ్గురు అన్నదమ్ముళ్లపై కత్తితో దాడి
- ఒకరి పరిస్థితి విషమం

8

## విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

- కేబుల్ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లేనని కుటుంబీకుల ఆందోళన
- బోధన్‌లో ఘటన

6

## మహిళలపై దాడులు, పరువు హత్యలపై పోరాడుదాం

- పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి

8

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఘన సన్మానాలు

6



సుభాష్‌నగర్ గురుద్వారాలో ప్రార్థనలో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, రిటైర్డ్ డీజీపీ తేజ్‌దీప్‌కౌర్

## తెలంగాణ సిక్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సిక్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అభినందించారు. తెలంగాణ సిక్ సొసైటీ ఉమెన్ డెవలప్‌మెంట్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోగల ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్ పక్కన ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాలను ప్రారంభించగా తెలంగాణ సిక్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తేజ్‌దీప్‌కౌర్ పాల్గొన్నారు. వైద్య శిబిరాలను ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సిక్ సొసైటీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాములబస్తీలో గల గురుద్వారాలో కలెక్టర్, రిటైర్డ్ డీజీపీలు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. తెలంగాణ సిక్ సొసైటీ ఉమెన్ డెవలప్‌మెంట్ హబ్‌కు శంకుస్థాపన చేశారు. గురుద్వారాను ఆనుకొని రేకుల షెడ్డులో నివాసాలు ఉంటున్న సిక్ కుటుంబాల ఇళ్లను సందర్శించి వారి జీవనస్థితిగతులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని రిటైర్డ్ డీజీపీ కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిక్ సొసైటీ ప్రతినిధులు దర్శన్‌సింగ్, మహేందర్‌సింగ్, దీప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల

## జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్

నిజామాబాద్ లీగల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయసేవ సంస్థ చైర్‌పర్సన్, జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడప గడపకి లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించాలన్నారు. రాజీపడదగ్గ అన్ని కేసులు ఇరువర్గాల కక్షదారులు కుదిర్చేలా చేయడమే న్యాయ సేవ సంస్థ యొక్క ముఖ్యలక్ష్యమని అన్నారు. దాదాపు 18వేల పైగా కేసులను రాజీకి కుదిర్చి కొట్టివేస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. లోక్ అదాలత్ గురించి ఇప్పటికే చాలా మందికి అవగాహన వచ్చిందన్నారు. అదనపు డీసీపీ బస్వారెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం మహేశ్వర్‌లు మాట్లాడుతూ లోక్ అదాలత్‌కి తమ వంతు సహకారాలు కక్షిదారులకు అందిస్తామన్నారు. న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి మాట్లాడుతూ.. అన్ని అవార్డు కేసులలో దాదాపు 5కోట్ల 34లక్షల 17వేలు రూపాయలు పరిహారం కింద కక్షిదారులకు ఇప్పించినట్లు ఆమె తెలిపారు. జిల్లా కోర్టులో 7 బెంచీలతో కాకుండా అన్ని మండలాల్లో కూడా బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు గోపికృష్ణ, హరికృష్ణ, పి.శ్రీనివాస్, కుష్బూ చటోపాధ్యాయ, న్యాయవాదులు లైజనింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల వల్లే నవోదయ పాఠశాల మరో ఆరు నెలలు వెనక్కి : ఎంపీ

సుభాష్‌నగర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల వల్లే నవోదయ పాఠశాల మరో ఆరు నెలలు వెనక్కి పోయిందని ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నవోదయకు సరైన స్థలం కేటాయించకపోవడం వల్ల పాఠశాల ఏర్పాటు ఆలస్యమవుతుందన్నారు. ఇప్పటికే కామారెడ్డి, బోధన్, బాన్సువాడ పరిధిలో మూడు కేంద్రానికి సంబంధించిన విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌లో జవహర్ నవోదయ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపితే.. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి బోధన్ షుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని ప్రతిపాదించి వెనక్కి వెళ్లేలా చేశాడని అన్నారు. బోధన్ ఎమ్మెల్యే, రూరల్ ఎమ్మెల్యేకు పడకపోవడం వల్లే నవోదయ పాఠశాల మరింత ఆలస్యమవు తుందన్నారు. సొంతంగా ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టుకునే ఆలోచనలో సుదర్శన్‌రెడ్డి ఉన్నారని అన్నారు. జక్రాన్‌పల్లి విమానాశ్రయం కోసం కేంద్ర మంత్రితో మాట్లాడానని ఓఎల్ఎస్ సర్వే చేసి పంపమని చెప్పినా.. పంపడం లేదన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వల్ల జిల్లాకు లాభం లేదన్నారు. తన రాజ కీయ జీవితంలో సుదర్శన్‌రెడ్డి ఒక్క బ్రిడ్జి కూడా కట్టలేదన్నారు. రేవంత్‌రెడ్డి ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇంకా ఏమి చేయలేమని డబ్బులు లేవని చెప్పకనే చెప్పాడన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఉత్తరాలు రాసి ఆల్ పార్టీ మీటింగ్‌కు రమ్మంటే ఎలా వెళ్తామని అన్నారు. మహిళా దినోత్స వం సందర్భంగా ప్రోగ్రాంలో ఉండగా ఆల్ పార్టీ మీటింగ్ ఎలా నిర్వహిస్తా రని అన్నారు. చీఫ్ మినిస్టర్ ఉండగా ఫైనాన్స్ మినిస్టర్ అధ్యక్షత వహిస్తారని ప్రశ్నించారు. దళితులమీద గౌరవం ఉంటే ముఖ్య మంత్రి కుర్చీ ఇవ్వాలన్నా రు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా నుంచి 85 శాతం బీజేపీకే ఓట్లు వేశారన్నారు. బీసీ కులగణనలో కోటి మంది లెక్కలేదన్నారు. బీజేపీలో ఆశావహులు ఎక్కువయ్యారని, ఒక్క టికెట్ కోసం నలుగురు ఐదుగురు పోటీ పడుతున్నారని అన్నారు. నగర పాలక సంస్థ ఎన్నికల్లో అసలు పోటీ బీజేపీ వర్సెస్ ఎంఐఎం ఉంటుందన్నారు. జనాభా ప్రకారం పార్లమెంట్ స్థానాలు చేస్తే తప్పేముందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దినేష్‌కులాచారి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి, బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

## మార్కెట్‌లో పసుపు రైతులను ఆదుకోవాలి : ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పసుపు పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతులను వ్యాపారులు ఇబ్బందులు పెడుతున్నారని వారికి ధర వచ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్‌తో శనివారం ఫోన్‌లో మాట్లాడారు. వ్యాపారులు గత కొన్ని రోజులుగా ధర తగ్గిస్తూ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకు మద్దతు ధర చెల్లించాలని ఆయన కోరారు. వ్యాపారులు ధర తగ్గించకుండా కొమ్ము పసుపునకు రూ.10వేలు, మండాకు రూ.9వేలు కటాఫ్ ధర ఉండే విధంగా చూడాలని ఆయన కోరారు. మార్కెట్ పాలకవర్గం దళారులు సిండికేట్‌గా మారి ధర తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. కలెక్టర్‌గా రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌లో ఇక్కడ తీసుకువస్తున్న పసుపునే అక్కడికి తీసుకువెళ్తే క్వింటాలుకు రూ.14వేల నుంచి రూ.16వేల మధ్య ధర వస్తుందని ఆయన తెలిపారు. వ్యాపారులు లాభాలు చూసుకుంటూ రూ.8వేలకే కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వచ్చే సోమవారం నుంచి రైతులకు ధర తగ్గకుండా చూడాలన్నారు. లేకుంటే రైతుల తరఫున తాము మార్కెట్‌కు వచ్చి మద్దతుగా నిలబడుతామని ఆయన తెలిపారు.

## ఫలితాలు ఫుల్.. సౌకర్యాలు నిల్!

- ధర్మారం(బి) గురుకుల పాఠశాలలో సౌకర్యాల లేమి
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- 150 మంది కోసం కట్టిన గదుల్లో 600 మంది విద్యార్థులు
- సరిపోని డైనింగ్ హాల్
- పడిపోయిన పాఠశాల ప్రహరీ
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

7

## ధర్మోరా వేంకటేశ్వర ఆలయంలో పూజలు



ధర్మోరాలో స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల

మోర్తాడ్,మార్చి8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మోరా గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శనివారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ఠాపన రెండో రోజు ఆయన వేదపండితుల సమక్షంలో పూజలు చేశారు. వేదపండితులు ఆయనను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిని ఆలయ నిర్మాణకర్తలు సాధారంగా ఆహ్వానించి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాతలు ముస్కు అనుప్‌కుమార్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డిలు ఎమ్మెల్యే శాలువతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ పూజరులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి



దొన్‌పాల్‌లో మాట్లాడుతున్న జిల్లా విద్యుత్ అధికారి రమేష్

మోర్తాడ్, మార్చి8(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొన్‌పాల్ గ్రామంలో శనివారం విద్యుత్‌ను ఆదా చేయడం పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సద స్సులో జిల్లా విద్యుత్ అధికారి రమేష్ మాట్లాడుతూ గ్రామస్థులు విద్యుత్‌ను పొదు పుగా వాడి ఆర్థికంగా లాభపడాలని కోరారు. ఇళ్లలో ఎల్ఈడీ బల్బులు వాడుకో వాలని, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌లు, లైట్‌లను ఆపివేయాలని, అవసర మైతేనే విద్యుత్‌ను వాడుకోవాలన్నారు.అంతేగాక ఐఎస్ఐ మార్కుగాల విద్యుత్ పరికరాలను వాడాలన్నారు. విద్యుత్ ప్రెషర్ కుక్కర్‌లను వాడాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మాజీ సర్పంచ్ దేవన్న, గ్రామకమిటీసభ్యులు, విద్యుత్ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నవీపేటలో రెండు బైక్‌ల చోరీ

నవీపేట,మార్చి8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల రెండు బైక్‌లు చోరీకి గురయ్యాయని ఏఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు. గత నెల 23న నవీపేటలోని తడగామ కాలనీకి చెందిన గైని చిన్న సాయిలు స్ప్రెండర్ ప్లస్ బైక్ చోరీకి గురైందని ఏఎస్ఐ తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం బయట బైక్ నిలిపి ఉంచగా గుర్తు తెలియని దొంగలు బైక్ ఎత్తుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.అలాగే నిజామాబాద్ మండలం మల్లారంకు చెందిన బొంకని దిలీప్‌కు చెందిన హీరో గ్లామర్ బైక్ గత 8న నవీపేటలో చోరీకి గురైందని ఏఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు. మేకల సంతకు వచ్చిన దిలీప్ తన బైక్‌ను స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం బయట నిలిపి ఉంచగా గుర్తు తెలియని దొంగలు బైక్ ఎత్తుకెళ్లారని ఆయన వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## బినోలలో రెండోరోజు కొనసాగిన ఉత్సవాలు

నవీపేట,మార్చి8(ఆంధ్రజ్యోతి): మండలంలోని బినోలలో శ్రీ సింధూర సిద్ధి వినాయక స్వామి ఆలయ జీర్ణోద్ధరణ, పునః ప్రతిష్ఠాపన, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ, రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, పంచముఖ ఆంజనేయ దేవాలయ పుష్కర కుంభాభిషేక మహోత్సవం శనివారం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతఃకాల పూజ, హోమం, ధాన్యాధివాసము, వేదోపచారము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి కరకమలములచే శత రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి.

## వన్నెల్(బి)లో వేంకటేశ్వరస్వామి పల్లకీసేవ



వన్నెల్(బి)లో ఆలయంలో కుంకుమార్చనలు పాల్గొన్న మహిళలు

ముప్కాల్, మార్చి8(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలం వన్నెల్(బి) గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు శనివారం ఘనంగా పల్లకిసేవ నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారికి వేదపండితుల మంత్రోచ్ఛరణాలతో పంచామృతాలతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, కుంకుమార్చన జరిపించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారిని మహిళల మంగళహారతులతో స్థానిక ఆలయం నుంచి హన్మాన్ ఆలయం వరకు ఊరేగించారు. ఆదివారం కళ్యాణం, నిర్వహించారు.

## బోధన్ లయన్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు

బోధన్‌రూరల్,మార్చి8(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను శనివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. కొత్తగా నెలకొల్పిన వాటర్‌ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నిర్మించదల్చిన లయన్స్ జనరల్ హాస్పిటల్ కోసం కంటి ఆసుపత్రి పక్కనే అందుబాటులో గల స్థలాన్ని పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పాతికేళ్ల నుండి ట్రస్టు ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా నామ మాత్రపు రుసుముతో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరి వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఈవో అశోక్, తహసీల్దార్ విఠల్, అధికారులు ఉన్నారు.

## రెంజల్‌లో ఉచిత వైద్య శిబిరం

రెంజల్,మార్చి8(ఆంధ్రజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలో ఇండస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తన్నీరు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ క్యాంప్ నిర్వహించారు. దాదాపు సుమారు వంద మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య, పోశెట్టి, మోహన్, శ్రీకాంత్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు అందజేయాలి

ఆర్మూర్‌రూరల్, మార్చి8(ఆంధ్రజ్యోతి): యువకులకు పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసేందుకు చొరవ చూపాలని కోరుతూ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డికి శనివారం ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు వినతి పత్రం అందజేశారు. లక్కంపల్లి సెజ్, ఆర్మూర్‌లోని లెదర్ పార్క్ స్థలాలను పరిశీలించాలని ఆయన కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, తదితరులు



రుద్రూరుపోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు ఆసుపత్రులు, వివిధ సంస్థల్లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత కేక్ కట్ చేసి మహిళామణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రంగంలో మహిళలకు సమాన న్యాయం కల్పించినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, ఉషా, సుజాత, మల్లైకా బేగం, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

**కోటగిరి:** రుద్రూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న మహిళ సిబ్బందిని రుద్రూరు సీఐ కృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ కల్చరల్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిక్‌సమాజ్, గురుద్వారా ప్రబంధ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురుద్వారాలో ప్రత్యేక పూజలు నిర్వహించి హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు.లెవెన్స్ మావోస్ సంస్థకు చెందిన అధికారులు, వైద్యులు ఉచిత దంత పరీక్షలు జరిపిమందులు అందజేశారు.ఈకార్యక్ర మం లో సిక్‌సమాజ్ ప్రతినిధులు, గురుద్వారా ప్రబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**మోపాల్:** మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మోపాల్ తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎస్సై, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూర్ గ్రామంలో మహిళా దినోత్స వాన్ని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, ముస్కె సంతోష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలను ఘనంగా సత్కరించారు.

**కోటగిరి:** కోటగిరి మండల కేంద్రంలో శనివారం బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చా నాయకులు శకుంతల, మౌనిక, పుష్ప, భూదేవి, అంజవ్వ, మాదాబాయి తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లా:**సీపీఐ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం మహిళ నాయకురాళ్ల భాగ్యలక్ష్మి, కవిత అంజలిలను శాలువతోట సత్కరించి సన్మానించారు. ఈకార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

● ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం...

ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల పీవోడబ్ల్యు కార్యాలయంలో శనివారం ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, జయ, విజయ, వరలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లా:**అంతర్జాతీయ మహిళ దినోత్సవ పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళ హక్కుల కోసం ఉద్యమిద్దామని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌గౌడ్, స్వర్ణరేణుక, సుకన్య, స్వప్న, విజయ, సునీత, సుమలత, గిరిజ,భూలక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

**వర్ని:**మండల కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ పురం గ్రామ పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి మహిళలకు చీరలు, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయిలు, ఆపరేటర్ రవి పాల్గొన్నారు.

**సుభాష్‌నగర్:** మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీ సోమిరెడ్డి, డీపీవో మల్లారెడ్డి, ఎక్సైజ్ ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవి, సీఎం తదితరులు పాల్గొన్నారు.

● ఆర్టీసీ ఆధ్వర్యంలో...

ఆర్టీసీ కండక్టర్లను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. నగరంలోని ప్రధాన బస్టాండ్‌లో ఆర్టీసీ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం సరస్వతి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారని అన్నారు.

**ఎడపల్లి:** మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ పాఠశాల కరస్పాండెంట్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ. కుటుంబంలో కుటుంబ అభివృద్ధికి మహిళలే ప్రధాన కారణమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజితా యాదవ్, విశ్రాంత ఉపాధ్యాయురాలు రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి:** మహిళలు మగవారితో సమానంగా అన్నిరంగాలలో రాణించాలని కమ్మర్‌పల్లి ఐకేపీ ఏపీఎం కుంట గంగారెడ్డి అన్నాను. ఈకార్యక్రమంలో ఐకేపీ సీసీ వర్షం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్ ఏఎన్ఎం అమృత, మహిళసమాఖ్య అధ్యక్షురాలు మేఘన, మౌనిక, సమత, నస్రీన్ , అంగన్‌వాడి టీచర్లు, వివోలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

**ఆర్మూర్‌రూరల్:** ఆలూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించా రు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, నవనీత, సంజీవ్, ముత్యం, నారాయణ, సంతోష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**డొంకేశ్వర్:** డొంకేశ్వర్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థాయి మహిళ ఉద్యోగులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్‌గౌడ్, సుమన్, బాపురావు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**ముప్కాల్:** ప్రపంచం మహిళ దినోత్సవాన్ని శనివారం బాల్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహేష్‌యాదవ్, కారోబార్ తహెర్, తదితరులు పాల్గొన్నారు.

**డిచ్‌పల్లి:** డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దానోత్సవం సంద ర్భంగా శనివారం విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లేష్, సబ్ ఇన్స్‌పెక్టర్లు షరీఫ్, సత్యం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్మూర్‌టౌన్:** మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ సంజీవని ఆసుపత్రిలో శనివారం ఘనంగా మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణగౌడ్, అంబల్ల తిరుపతి, జ్ఞానిచావ్లా, విజయానంద్, ప్రిన్సిపాల్ శాంతమూర్తి,పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి, బోధన్, మెండోర, పెర్కిట్,కమ్మర్‌పల్లిలో ఆర్మూర్ ఆర్టీసీ డిపోలో ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించారు. వివిధ పాఠశాలలో వివిధ మహిళా సంఘాలల్లో మహిళలను ఘనంగా సన్మానించారు.



బాలనగర్‌లో..



మోర్తాడ్‌లో ..



కమ్మర్‌పల్లిలో..



ముున్సిపల్ మహిళా కార్మికులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ గ్రీన్ సభ్యులు



కోటగిరిలో..



కాలూరులో ..



ఆలూర్‌లో మహిళలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



డొంకేశ్వర్‌లో..



బోధన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం దృశ్యం

# బోధన్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేస్తాం

బోధన్‌రూరల్,మార్చి8(ఆంధ్రజ్యోతి): జిల్లాతో పాటు బోధన్ నియోజకవర్గానికి త్వరలోనే కావాల్సిన నిధులు మంజూరు చేస్తానని జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని బీజేపీ నాయకులతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ త్వరలోనే జిల్లాతో పాటు బోధన్ నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జీలకరి ప్రవీణ్, బీజేపీ నాయకులు సిర్ప సుదర్శన్, బూత్ అధ్యక్షులు తోట సురేష్, పవన్, నీరడి బాబురావు తదితరులున్నారు.

**ఆర్మూర్‌రూరల్:** మండలంలోని మామిడిపల్లి సమీపంలోని కల్వర్టు నుంచి అప్రోచ్ రోడ్‌కు నిధులు మంజూరు చేయాలని అండర్ బ్రిడ్జి రోడ్డును నిర్మించాలని శనివారం మామిడిపల్లి రైతులు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ రైల్వేలైన్ కారణంగా తమ విలువైన వ్యవసాయ భూములు కోల్పోయామని వారన్నారు. జ్ఞానజ్యోతి పాఠశాల సమీపంలో నూతనంగా నామకరణం చేసిన అర్వింద్‌నగర్ కాలనీకి లేవల్ క్రాసింగ్‌ను ఏర్పాటు చేయాలని వారు ఎంపీని కోరారు. లెవల్ క్రాసింగ్ కొరకు కృషి చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఎంపిని కలిసిన వారిలో కోటపాటి నర్సింహంనాయుడు, నర్సారెడ్డి, చిన్న రాజన్న, దొన్కంటి సాయారెడ్డి, లక్కరం పోశెట్టి, మల్లయ్య, ముత్యాల గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సుభాష్‌నగర్:** పొగాకు పంటను కొనుగోలు చేసేలా కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్‌కు పొగాకు రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎంపీని కలిసి పొగాకు పంటను కొనుగోలు చేయాలని శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తంబాకు బోర్డు చైర్మన్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌ను కలిసి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ ద్వారా పొగాకు కొనుగోలు చేసేలా కృషి చేయాలని కోరారు. . బోధన్ నియోజకవర్గంలో సుమారు 8వేల ఎకరాలు పొగాకును పండిస్తున్నామని తెలిపారు.



ఎంపీని కలిసిన బోధన్ బీజేపీ నాయకులు

**మాక్లూర్:** ఆలూర్ మండలం కల్లెడ గ్రామాభివృద్ధికి నిధు లు కేటాయించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు సూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి ఎంపీ నిధుల ద్వారా బస్టాండ్, మహాలక్ష్మీ ఆలయం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఐమాస్ లైట్లు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు అగ్గోళ్ళ ప్రణయ్‌తేజ్, సురేష్, మల్లయ్య, మధు, పాల్గొన్నారు.

# డిష్ బాక్స్ నుంచి విద్యుత్ సరఫరా కావడంతో వ్యక్తి మృతి

● కేబుల్ ఆపరేటర్ నిర్లక్ష్యంతోనే మృతి అంటూ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన ● కేసు నమోదు చేస్తామని పోలీసుల సముదాయింపు

బోధన్‌రూరల్,మార్చి8(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో శనివారం మధ్యాహ్నం సయ్యద్ బాబా అనే వ్యక్తి తన ఇంటిపై ఉన్న బట్టలు ఆరవేసే తీగకు అక్కడే ఉన్న డిష్ బాక్స్ నుంచి విద్యుత్ సరఫరా కావడంతో మృతి చెందాడని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు కేబుల్ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లే నిండు ప్రాణం బలైందని మృతుడి కుటుంబ సభ్యులు బోధన్ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ధనార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్న ఆపరేటర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించారు. తన ఇంటిపై కెబుల్ ఆపరేటర్ నోడ్‌ను ఏర్పాటు చేయడంతో ఆ నోడ్ నుండి విద్యుత్ సరఫరా కావడంతో అది గమనించని బాబా కెబుల్ వైర్‌ను తాకడంతో బాబాకు విద్యుత్ సరఫరా అయి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. నోడ్‌ను తమ ఇంటిపై నుండి తీసి వేయాలని ఆపరేటర్‌కు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని మృతుడి కుమారుడు ఆరోపించాడు. నెల వారి కలెక్షన్‌లు చేసుకునే ఆపరేటర్ సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తన తండ్రి మృతి చెందినట్లు మృతుడి కుమారుడు సయ్యద్ అద్నాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. పోలీసులు వారిని సముదాయించి కెబుల్ ఆపరేటర్‌పై చట్టరీత్యా చర్యలు చేపడతామని సముదాయించడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు. మృతుడి కుమారుడు సయ్యద్ అద్నాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని ఈ సందర్భంగా సీఐ వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



ఆందోళనకారులను సముదాయిస్తున్న పోలీసులు

## బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

మోర్తాడ్,మార్చి8(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెం, మోర్తాడ్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను శనివారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. పాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సాయిరెడ్డి అమ్మమ్మ మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. మోర్తాడ్‌లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుసుఫోద్దిన్ అమ్మ మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీజడ్పీటీసీ బద్దం రవి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్లెడ ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను నాలుగు గ్రూపులుగా విభజించాలి

సిరికొండ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను ఏబీసీడీ అనే నాలుగు గ్రూపులుగా విభజన చేయాలని కోరుతూ సిరికొండ మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు డప్పులతో ర్యాలీ నిర్వహించారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు రిజర్వేషన్‌లు అందేలా చూడాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సంజీవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సిరికొండ మండల కేంద్రంలో డప్పులతో ప్రదర్శన చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు దీపక్, కార్యదర్శి గణేష్, పోతున్నార్, చిన్నవాల్గోట్, సిరికొండ, న్యావనంది గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బుద్ధవిహార్ బ్రాహ్మణుల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలి'



నిరసన వ్యక్తం చేస్తున్న బామ్‌సేఫ్ నాయకులు

సుభాష్‌నగర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లోని మహాబోధి బుద్ధ మహా విహార్‌ను బ్రాహ్మణుల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని బామ్‌సేఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం పూలాంగ్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బామ్‌సేఫ్ నాయకులు చెన్నయ్య మాట్లాడుతూ ప్రపంచానికి స్వేచ్ఛ స్వాతంత్ర సమానత్వం కోసం శాంతి అహింసలను బోధించిన గౌతమ బుద్ధునికి జ్ఞానోదయమైన స్థలంలో బుద్ధగయా నెలకొల్పి అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా చేశారని అన్నారు. బౌద్ధ కేంద్రాన్ని బ్రాహ్మణులు ఆక్రమించి బౌద్ధ వారసత్వాన్ని ధ్వంసం చేస్తున్నారని అన్నారు. బిహార్ ముఖ్యమంత్రి నితిష్‌కుమార్ జోక్యం చేసుకొని బుద్ధగయాలోని బౌద్ధ విహార్‌లో బౌద్ధులకే అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.చెన్నయ్య, విజయ్‌కుమార్, షేక్ హుస్సేన్, రాములు, రాజేష్, రాంజీ చక్రవర్తి, జహీర్ ఉద్దీన్, సజ్జత్ , రఫీ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫటా..ఫట్...

### శాంతిభద్రతలను అదుపులో ఉంచేందుకు కృషి

● పుష్ప, రాజంపేట ఎస్సై



**ఆంధ్రజ్యోతి:** గ్రామాలలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత ఎలాఉంది.. లేని గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారా..?

ఎస్సై: ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సీసీకెమెరాలు చాలా కీలకంగా మారాయి. ఇటీవల జరిగిన ఆర్గొండ చైన్‌స్నాచింగ్ కేసులో సీసీ ఫుటేజ్ ఆధారంగానే దొంగలను పట్టుకుని జైలుకు పంపాం. చాలా వరకు గ్రామాలలో సీసీకెమెరాలు పెట్టుకున్నారు కాని దాని నిర్వహణ లేక పాడైపోతున్నాయి. ఆయా గ్రామస్తులతో మాట్లాడి రిపేర్ చేయించేలా అవగాహన కల్పిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** రోడ్డు ప్రమాదాలపై ప్రయాణికులకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు...?

ఎస్ఐ: గత జనవరి నెలలో నిర్వహించిన రోడ్డుభద్రత కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాం. నిత్యం వాహనతనిఖీలు చేపడుతూ ప్రజలకు రోడ్డుభద్రతపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం.చాలావరకు వాహనదారులు హెల్మెట్ వాడడం లేదు.ఏదైన ప్రమాదం జరిగితే తలకు గాయాలై ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది.మద్యం తాగి వాహనాలునడిపిన వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు జరిమానాలు విధించి కేసు నమోదుచేస్తున్నాం

**ఆంధ్రజ్యోతి:** మండలంలో శాంతిభద్రతలు, పేకాటపై ఏం చర్యలు తీసుకుంటున్నారు...?

ఎస్ఐ: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయడంతో పాటు పేకాట ఆడుతున్నవారిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. పేకాట శిభిరాలు ఏం లేన్నప్పటికి పండుగల సమయంలో పలుచోట్ల పేకాటాడుతున్నవారిని గుర్తించి కేసులు నమోదుచేస్తున్నాం. పేకాట ఆడితే తమకు తెలియజేయాలని ఆయాచోట్ల గ్రామస్తులకు తెలుపుతున్నాం.

**ఆంధ్రజ్యోతి:** సైబర్‌నేరాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నారా...?

ఎస్ఐ:ప్రస్తుతం టెక్నాలజీలో రోజురోజుకు మార్పులు వస్తుండడంతో గతంలో మాదిరి దొంగతనాలు చేయడంలోను మార్పు కనిపిస్తుంది. అందుకు ఆన్‌లైన్ వేదికగా మారుతుంది.సైబర్ నేరాలు అధికంగా పెరిగిపోతుండడంతో యువతకు ఆన్‌లైన్‌గేమ్‌ల పట్ల, లోన్‌యాప్‌ల పట్ల,ఇతర ఆన్‌లైన్ లావాదేవిలపై అవగాహన కల్పిస్తున్నాం.ఎవరికైన సైబర్‌నేరాల భారిన పడితే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్‌చేయాలి.

● (రాజంపేట, ఆంధ్రజ్యోతి )

## ఉత్తరమా.. ఏదీ నీ చిరునామా!

● నాడు ఉత్తరాలతో క్షేమ సమాచారాలు
● నేడు సెల్‌ఫోన్ రాకతో తగ్గిపోయిన ఉత్తరాలు
● స్వల్ప కార్యకలాపాలకు మాత్రమే ఉత్తరాలు వాడకం

మెండోర, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మనసులోని మాటలను మనకు నచ్చిన వారితో పంచుకునేందుకు క్షేమ సమాచారాలు తెలుసుకునేందుకు ఉత్తరాలు ఎంతగానో ఉపయోగపడేవి. నాడు వాటిని తిరిగి చదువుకుంటూ మురుసి పోయేవారు. నేడు సెల్‌ఫోన్‌ల రాకతో ఉత్తరాలు ఆదరణ కరువైంది. ప్రస్తుతం వాట్సాప్, ఫెస్‌బుక్, ట్విట్టర్‌ఓ మెసెజ్ వంటి యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో క్షణాల్లో సమాచారం చేరిపోతుంది. ఒక్కప్పుడు ఉత్తరం వ చ్చిందంటే అందులో ఏం సమాచారం వచ్చిందో తెలుసుకోవాలనే ఆతృత ఉం డేది. గ్రామాల్లో నిరక్షరాస్యులు చదువుకున్న వారి వద్దకు వెళ్ళి ఉత్తరాలు రా యించేవారు. వచ్చిన ఉత్తరాలను వారితో చదివించుకునేవారు. కానీ ప్రసుత్తం సెల్‌ఫోన్ వాడకం ద్వారా ఉత్తరానికి ప్రాధాన్యత తగ్గింది. పల్లెల్లో నిరక్షరాస్యులు సైతం సెల్‌ఫోన్‌లు మాట్లాడుతున్నారు. దీంతో ఇతరులను ఆశ్రయించే బాధ త ప్పింది. ప్రస్తుతం ఉత్తరాలను కొన్ని కార్యకలాపాలకు మాత్రమే నామ మాత్రంగా వాడుతున్నారు. ఉత్తరాన్ని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశ పెట్టింది. చదువుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన పిల్లలు వారి తల్లి దండ్రులకు ఉత్తరాలు రాసేవారు. దీని ద్వారా రాతపై మక్కువ పెరిగేది. ఒక ప్రాంతంలో ఉన్న వారు మరో ప్రాంతంలో ఉన్న వారి బంధువుల యోగ క్షేమాలు తెలుసుకోవడానికి ఉత్తరాలు రాసేవారు కానీ ప్రస్తుతం సెల్‌ఫోన్ రాకతో వారికి ఆదరణ తగ్గింది. నాడు ఉత్తరం చేరాలంటే మూడు నుంచి నాలు గు, ఐదు రోజుల సమయం పట్టేది. కాని ప్రస్తుతం సెల్‌ఫోన్ వాడకం పెరగ డంతో వాట్సాప్, ఫెస్‌బుక్‌ల ద్వారా మెసెజ్‌లు చేస్తూ సమాచారాలు తెలుసు కుంటున్నారు. ఆనాటి జ్ఞాపకాలను ఉత్తరాలను చదుకుంటూ మురిసిపోయే వారు.

**నాడు ఉత్తరం వచ్చిందంటే చాలు సంబరపడేవారు..**

నాడు చదువుకునే విద్యార్థులు పాఠశాలకు పోస్ట్‌మెన్ వచ్చిందంటే చాలు విద్యార్థులు ఎవరికి ఉత్తరం వచ్చిందోనని ఎదురుచూసేవారు. ఉత్తరం వచ్చిన విద్యార్థి చదువుకుంటూ మురిసిపోయే వారు. నాడు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఉత్తరాల ద్వారా పంపుకునే వారు నేడు సెల్‌ఫోన్‌తో అర్ధరాత్రి అయిందంటే చాలు మెసేజ్‌లు పెడుతూ శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు. నాడు గల్ఫ్ దేశం వెళ్ళిన వారు నెలకు ఒక్కసారి ఉత్తరాలలో క్షేమసమాచారాలు తెలుసుకునేవారు. నేడు సెల్‌ఫోన్‌లతో నిమిషంలో క్షేమసమాచారాలు తెలుసుకుంటున్నారు. వీడియోకాల్ ద్వారా మాట్లాడుకుంటున్నారు. గ్రామాల్లో కొందరు నాడు వచ్చిన ఉత్తరాలను నేటికి భద్రపర్చుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

**నాడు ఉత్తరాలతో క్షేమసమాచారం తెలుసుకునే వాళ్లం..**


● మచ్చర్ల శ్రీనివాస్, మెండోర



నాడు సెల్‌ఫోన్‌లు ఉండేవి కాదు. బంధువులకు, మిత్రులకు సమాచారాలు అందించాలంటే ఉత్తరాలు రాసే వాళ్లం. తిరిగి సమాచారం వచ్చే వరకు వేచి చూసేవాళ్ళం. ఇప్పుడు సెల్‌ఫోన్‌లు వచ్చి యువత చెడు అల వాట్లకు అలవాటు పడే యువత చెడు పోతుంది. నేడు కూడా అప్పటిలాగా ఉత్తరాలతో క్షేమ సమాచారాలు ఉంటేనే బాగుండేది.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా యజ్ఞంకాల్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి పల్లకిని కొండపై చుట్టు ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఆలయంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, బ్రాహ్మణ్‌పల్లి సింగిల్‌విండో చైర్మన్ కాట్‌పల్లి నర్సారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న చేస్తున్న భక్తులు


ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్

# ఫలితాలు ఫుల్.. సౌకర్యాలు నిల్

● ధర్మారం(బి) గురుకుల పాఠశాలలో సౌకర్యాల లేమి ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ● 150 మంది విద్యార్థుల సామర్థ్యం గదుల్లో 600 మంది జీవనం
● సరిపోని డైనింగ్ హాల్ ● పడిపోయిన ప్రహరీ ● పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆంధ్రజ్యోతి పరిశీలన


1986లో ప్రారంభించిన గురుకుల పాఠశాల


శిథిలావస్థకు చేరిన గురుకుల పాఠశాల భవనం


విద్యార్థులకు సరిపోని డైనింగ్ హాల్

డిచ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రానికి 8కిలో మీటర్ల దూరంలో ఉన్న ధర్మారం గురుకుల పాఠశాల కొన్నేళ్లుగా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. 1986లో ధర్మారం(బి) గురుకుల పాఠశాల 150 మంది విద్యార్థుల కోసం నిర్మించగా ప్రస్తుతం ఆ భవనలలో 640మంది ఉంటున్నారు. చాలీచాలని డైనింగ్ హాల్ డ్రెసింగ్ హాల్, తరగతి గదులు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, సరిపోక సతమతమవుతున్నారు. పాఠశాల పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దీంతో దోమల బెడద అధికమైందని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తు న్న ప్రిన్సిపాల్ సంగీత ఇటీవలే నిర్మల్ జిల్లా జామ్‌కు బదిలీ కాగా ప్రస్తుతం మాధవిలత ప్రిన్సిపాల్‌గా వ్యహరిస్తున్నారు. గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కారించాలని అధ్యాపకులు, ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు లేఖలు రాసిన సమస్యలు ఏక్కడ వేసిన గొంగడి అనే చందంగా తయారచయ్యాయి. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కళాశాలను తనిఖీ సమయంలో సమస్యలపై ప్రిన్సిపాల్ మాధవిలత కలెక్టర్‌కు వివరించారు. 35ఏళ్ల క్రితం నిర్మించిన గురుకుల భవనాలు శిథిలవస్థకు చేరి బీటలు వారాయి. భవనల్లోని విద్యుత్ వ్యవస్థ ధ్వంసమైంది. గతంలో సుద్దపల్లి గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థినికి డెంగ్యూ జ్వరం రావడంతో విద్యార్థులు ఆందోళనకు గురైన విషయం తెలిసిందే. రాత్రి వేళాల్లో విద్యుత్ సరఫరా పోతే అంధకారంలోనే ఉండాల్సిన పరిస్థితి ఉందని జనరేటర్ సదుపాయం ఏర్పాటు చేసేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

● రాణి అహల్యాబాయ్ హోల్కర్ చిత్రపటానికి నివాళ్లు ● హాజరైన ఇఫ్లూ సహాయ ఆచార్యుడు కంకట రాజారాం


టీయూలో జ్యోతి వెలిగిస్తున్న ఇఫ్లూ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ రాజారాం


నిజామాబాద్‌లో..



మద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానించిన ఎస్సై

డిచ్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్ మహా సంఘ్(ఏబీఆర్ఎస్ఎమ్) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి అహల్యబాయ్ హోల్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇఫ్లూ యూనివర్సిటీ కమ్యూనికేషన్ విభాగం సహాయ ఆచార్యులు డా.కంకట రాజారాం హాజరై మాట్లాడుతూ మహనీయుల వీరగాథలతో స్ఫూర్తి పొంది నవ భారతం నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. తమ వ్యక్తిగత జీవితంలో ఏన్నో విషాదాలు ఉన్న వాటిని అధిగమించి మూడు దశబ్దాల పాటు మాలువ రాజ్యం మహారాణిగా అహల్యాభాయ్ పరిపాలన కొనసాగించారని ఆయన తెలిపారు. విద్యా రంగంలో ఆమె చూపిన తెగువ పాలన సంస్కరణలు తెచ్చిన విధానం సామాజిక సామరాస్యతకు చేసిన కృషి కాశీ విశ్వనాథ్, సోమ్‌నాథ్ ఆలయాల పున రుద్ధరణలో తాను పోశించిన పాత్ర నుఆయన గుర్తు చేశారు. లక్ష్మీబాయి, రుద్రమాదేవి, చాకలి ఐలమ్మ లాంటి వారి స్ఫూర్తితో దేశ రక్షణకు పాటుపడాల్సిన అంశం వివరించారు. టీ యూ పూర్వ విద్యార్థి డా.దస్తగిరి మాట్లాడుతూ అహల్యా భాయ్ జీవిత చరిత్ర వివరించారు. స్వయంగా యుద్ధంలో పాల్గొన్న అంశాలను తెలిపారు. యువత పొల్కర్‌రాణి జీవిత గాథ స్ఫూర్తితో గొప్ప పనులు చేయడాలనికి ముం దుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ సహాయ అచార్యులు వాసం చంద్ర శేఖర్ మాట్లాడుతూ రాణి అహల్యాబాయ్ హోల్కర్‌ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ అచార్యులు నర్సయ్య పాల్గొన్నారు.

**తల్లి బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుంది**

**నిజామాబాద్ అర్బన్:** ఇంట్లో తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆ కుటుంబం మొత్తం బాగుంటుందని, అందుకే స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఏసీపీ రాజా వెంకటరెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లాలోనే మొట్టమొదటి మహిళా మున్సిపల్ కౌన్సిలర్ స్వర్గీయ మాదాసు స్వామియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది మధ్య తరగతికి చెందిన యువతీ యువకులు సోషల్ మీడియా మోజులో పడిపోయి ఎన్నో రకాలుగా నష్టపోతున్నారని అలాంటి అలవాట్ల నుంచి తమ పిల్లలను కాపాడుకోవాల్సిన బా ,ధ్యత తల్లిదండ్రుల మీద ఉంటుందని గుర్తుచేశారు. కుటుంబంలో తల్లిపాత్ర అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రమాదేవి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ డాక్టర్ వారే దస్తగిరి, నిర్వాహకుడు మాదాసు స్వామి యాదవ్, బీజేపీ మాజీ నగర అధ్యక్షుడు యెండల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో..**

**మద్నూర్:** మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మద్నూర్ మండలంలో మహిళా సిబ్బందికి సన్మానించారు. మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో మహిళలు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పటించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా సి బ్బందికి ఎస్సై విజయ్ కొండ సన్మానించారు.

## జోయ్ అలుక్కాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం


జోయ్ అలుక్కాస్ ఆధ్వర్యంలో మళలను సన్మానిస్తున్న దృశ్యం


స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నగరంలోని హరిత హోటల్‌లో శనివారం జోయ్ అలుక్కాస్, ఉమెన్ ఆన్ వింగ్ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నగర మాజీ మేయర్ దండునీతూకిరణ్, జిల్లా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌లు హాజరై వివిధ రంగాల్లో ప్రతిభకనబర్చిన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల శ్రీనివాస్‌గుప్త, ఉప్పాల స్వప్న, వావ్ ఫౌండర్ గజవాడ మౌనిక, జోయ్ అలుక్కాస్ అసిస్టెంట్ మేనేజర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

● **స్నేహ సొసైటీలో..**

నగరంలోని మారుతీనగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో ఉమెన్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది విద్యార్థులందరికి అన్నదానం నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, మహిళా ఉపాధ్యాయులు సీహెచ్ వరలక్ష్మి, సుచరిత, సునీత, సుజని, ప్రయాగ, ధనలక్ష్మి ఎస్.సిద్దయ్య పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన తొర్లికొండ విద్యార్థులు


విజ్ఞానయాత్రలో ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

జక్రాన్‌పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. బాసర సరస్వతి అమ్మ వారి దేవాలయం, రాజీవ్‌గాంధీ టెక్నాల జీ యూనివర్సిటీ, బాసర ట్రిబుల్ ఐటీ, కదిలి పాపేశ్వరాలయం, కల్వ నర్సింహ స్వామి దేవాలయం, నిర్మల్ కొయ్యబొమ్మల పరిశ్రమ, పోచంపాడ్‌లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, పోచం పాడ్ డ్యామ్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లా డుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా బాసర అమ్మవారి దీవేకలు పొందడం, అలాగే పోచంపాడ్‌లో వి ద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ ఏ విధంగా తయారవుతుందో విద్యార్థులు ప్రయోగాత్మకంగా పరిశీలించినట్టు తెలిపారు.

## రాజీమార్గమే రాజమార్గం

● బోధన్‌లో 1771, ఆర్మూర్‌లో 2071 కేసుల పరిష్కారం

బోధన్‌రూరల్,మార్చి8(ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాజ మార్గమని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి రవి కుమార్ అన్నారు. శనివారం బోధన్ కోర్టు ప్రాంగణంలో మెగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ కోర్టులోని వివిధ విభాగాలలో శనివారం 1771కేసులు పరిష్కారం అయ్యాయని కోర్టు న్యాయమూర్తులు తెలిపారు. 47.77లక్షల రూపాయల బ్యాంకులకు, కక్షిదారులకు ముట్టినాయి అన్నారు. 13.06లక్షల రూపాయలు జరిమాన రూపంలో ప్రభుత్వ ఖాతాలో జమచేయబడ్డాయని వివరించారు. ఈ సందర్భంగా 5వ అదనపు జిల్లా న్యాయాధికారి రవికుమార్ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమన్నారు.


ఆర్మూర్ లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ న్యాయాధికారి నసీం

**ఆర్మూర్‌టౌన్:** క్షణికావేశంలో తప్పులు చేసి శిక్షలు అనుభవిస్తూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ప్రతీఒక్కరు రాజీమార్గన్ని ఎంచుకొని రాచమార్గంలో ప్రయాణించాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి నసీం సుల్తాన తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌లో 2071కేసులను పరిష్కరించారు. సబ్‌కోర్టులో రెండు సివిల్, ఒకటి హెచ్ఓపీ, ఒకటి పీపీ, 163బ్యాంకు పీఎల్‌సీలు పరిష్కరించగా పీడీఎం కోర్టులో 50సీసీ కేసులు, ఒకటి సివిల్ కేసు కాగా ఏడీఎం కోర్టులో 83ఎక్సైజ్ అండ్ సీసీ కేసులు, అడ్మిషన్స్, అలాగే సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో 1800 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి సరళరాణి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య పాల్గొన్నారు.


బోధన్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ దృశ్యం

## పతంజలి యోగా కేంద్రం ఆధ్వర్యంలో మట్టిస్నానం

కోటగిరి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం యోగసాధకులు మట్టిస్నానం చేశారు. మట్టిస్నానం చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు విశ్వనాథ్ మహజన్ తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 10:30గంటల వరకు 46మంది యోగ సాధకులు మట్టిస్నానం చేశారు. పంచ మహ భూతాలలో భూమి ఒకటని ఆయన పేర్కొన్నారు. పుట్ట మన్ను, చెరువు మన్ను శరీరానికి పూజి గంటసేపు సూర్యుడి ముందు నిలబడి యోగా, ప్రాణయమం చేయడం వల్ల వివిధ రకాల చర్మ రోగాల నివారణ, బీపీ, షుగర్స్, కొలెస్ట్రాల్, హృదయ సంబంధ రోగాలను దూరం చేయడం సాధ్యమవుతుందన్నారు. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సమితి అధ్యక్షులు మోహన్, శ్రీనివాస్, పురుషోత్తం, ప్రకాష్, సాయిలు, లలేందర్, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పనులను అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవు: బోధన్ ఎమ్మెల్యే



రెంజల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

రెంజల్,మార్చి8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అభివృద్ధి పనుల పేరిట గ్రామాలలో పనులు చేపడితే కొందరు కక్ష్యసాధింపు చర్యగా పనులను అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం రెంజల్ మండలంలోని సాటాపూర్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మండల నాయకులతో మాట్లాడారు. ప్రభుత్వం గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు ఖర్చు చేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. పనులను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పనులు చేపడితే కొందరు రాజకీయ స్వార్థంతో పనులను అడ్డగిస్తున్నారని ప్రభుత్వ పనులను అడ్డగిస్తే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చూస్తుందని, ప్రతి గుంటకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతుల పంటలు బాగా పండినప్పుడే రైతు కళ్లలో ఆనందం ఉంటుందని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు మొబీన్ ఖాన్, మహిపాల్‌రెడ్డి, సాయరెడ్డి, సీహెచ్ రాములు, జావీదోద్దీన్, ధనుంజయ్, మోహన్ , రవి, సాయిబాబా గౌడ్, యోగేష్, సురేష్ పాల్గొన్నారు.

● శివాలయం ప్రారంభోత్సవంలో పూజలు

**బోధన్‌రూరల్:** భగవంతుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని లంగ్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివపంచయాతన దేవత స్థిర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య విగ్రహ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆలయాల అన్నింటికి తోడ్పటు అందిస్తుందన్నారు. పరమాత్ముడి ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, వేద పండితులు గణేష్ మహరాజ్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



నవీపేటలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

● కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**నవీపేట:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 43మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భం గామహిళ సంఘాల సభ్యులు, మహిళ ఉద్యోగుల సమక్షంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**బోధన్‌రూరల్:** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పాషా మొయినోద్దీన్, హరికాంత్ చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, శరత్ రెడ్డి, దాము, తహసీల్దార్ విఠల్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరిస్తా: రూరల్‌ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను కలిసిన కంజర్ గ్రామస్థులు

మోపాల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గ్రామ పెద్దలకు సూచించారు.శనివారం మండలంలోని కంజర్ గ్రామస్తులు మర్యాద పూర్వకంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. గ్రామంలో ఉన్న రోడ్లకు రూ.30లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ.12లక్షలు, అంగన్‌వాడి భవనానికి రూ.12లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గ్రామ పెద్దలకు వివరించారు. ఈపనులు తొందరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామానికి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని తెలిపా రు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇతర అన్ని పథకా లను అర్హులకు వర్తింపజేయాలని గ్రామపెద్దలు సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సుధాకర్‌రెడ్డి, శ్రావణ్‌పటేల్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, గొల్ల రమేష్, అమన్ తదితరులు ఉన్నారు.

## ఇస్లాంపూరలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

డిచ్‌పల్లి, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ఘన్‌పూర్ పరిధిలోని ఇస్లాంపూర కాలనీలో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు షాదుల్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. రోడ్డునిర్మాణా నికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి 10లక్షలు మంజూరు చేయడం అభినందనీయ మన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సవిత రామకృష్ణ, లింబాద్రి, హరీశ్, సాయిలు, దేవేందర్, బాజేందర్, రమేశ్, ఆసిఫ్, అహ్మద్ పాష, ముస్తాఖ్, ఇలియస్, బాబా, ప్రసాద్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు

### మైనార్టీ గురుకుల కళాశాల, పాఠశాలల్లో
## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మైనార్టీ గురుకుల కళాశాలలు, పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ గురుకుల కళాశాల, పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ మహ్మద్ బషీరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు ఎస్సీఎస్టీబీసీఓసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ ఈ నెల 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పి స్తున్నట్లు ఆయన తెలిపారు. టీఎంఆర్ఈఎస్‌తెలంగాణ.సిజిజి.జీవోవి.ఇన్‌వెబ్ సైట్ ద్వారా ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులఆదాయ పరిమితి లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల వారి ఆదాయ పరిమితి 2లక్షలకు మించ కుండా ఉండాలని ఇతర వివరాలకు 9290909078,8801425857నెంబర్లను సంప్ర దించాలన్నారు.దరఖాస్తులను ఆన్‌లైన్‌లో లేదామీసమీపంలోని మైనార్టీ గురుకుల కళాశాల,పాఠశాలల్లో నేరుగా అందజేయవచ్చునని ఆయన కోరారు.

## 10 నుంచి ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం

నిజామాబాద్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఈనెల 10వ తేదీ నుంచి ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని డీఐఈవో రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలోని మూల్యాంకన కేంద్రంలో సంస్కృతం బోధించే అధ్యాపకులు అందరూ 10వ తేదీ ఉదయం 9.30లకు రిపోర్ట్ చేయాలన్నారు. అన్ని ప్రైవేటు కళాశాలలో సంస్కృతం బోధిస్తున్న అధ్యాపకులు వెంటనే తమ కాలేజీ లాగిన్ నుంచి నియామకపత్రాలను ప్రింట్ తీసుకొని 10వ తేదీ మూల్యాంకన కేంద్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అధ్యాపకులను వెంటనే ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు రిలీవ్ చేయాలని ఆయన కోరారు. రిలీవ్ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లపై ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

ఇందల్వాయి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందల్వాయి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఐఈజీఎస్ 15లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శనివారం భూమిపూజ చేశారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఇందల్వాయిలో సీసీ రోడ్డు నిధులు మం జూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీఅధ్యక్షుడు న వీ న్ గౌడ్, వీడీసీ చైర్మన్ జితేం ద ర్, సంతోష్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మాజీ మేయర్ ఆకుల సుజాతకు పరామర్శ



ఆకుల సుజాత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బిగాల గణేష్‌గుప్త

సుభాష్‌నగర్,మార్చి 8(ఆంధ్రజ్యోతి):మాజీ మేయర్ ఆకుల సుజాత ను మాజీఎమ్మెల్యే బిగాలగణేష్‌గుప్త పరామర్శించారు.జిల్లా కేంద్రంలోని మాజీ మేయర్ స్వగృహంలో శనివారం పరామర్శించారు.ఇటీవల ఆకుల సు జాత పెద్దకుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబ స భ్యులకు ధైర్యం చెప్పారు.కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

## విద్యుత్ మీటర్ తిరగకుండా చేస్తే కఠిన చర్యలు

సుభాష్‌నగర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): విద్యుత్ మీటర్ తిరగకుండా చేస్తామని చెప్పి వినియోగదారుల నుంచి డబ్బులు తీసుకొని మీటర్‌లోని కొన్ని వైర్లను కట్ చేయడం జరుగుతుందని ఇలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని విద్యుత్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మీటర్‌లోని కొన్ని వైర్లను తొలగించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అన్నారు. చట్టరీత్య నేరంగా పరిగణించబడుతుందని కేసులు నమోదు అవుతాయని తెలిపారు. ఇలా ఎవరైనా వచ్చిన యెడల విద్యుత్ విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## 11న రైతు ధర్నాలను జయప్రదం చేయాలి

ఖిల్లా,మార్చి 8(ఆంధ్రజ్యోతి):బీజేపి ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతు ఆదాయాన్ని రెండింతలు చేస్తామని చెప్పి మోసం చేసినందుకు నిరసనగా మార్చి11న రైతు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌చార్జీ ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల ఏఐకేఎంఎస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను గాలికి వదిలేసి కార్పొరేట్ కంపెనీలకు సీతఊపోగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేయడానికి రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని రావడంతో రైతాంగం రాజకీయాలకు అతీతంగా సంయుక్త కిసాన్ మోర్చా వేదిక ఏర్పాటు చేసుకుని దీర్ఘకాలంగా పోరాటం చేస్తుందన్నారు. రాతపూర్వకంగా మోడి సిఫార్సులను అమలు చేస్తానని హామీ ఇచ్చి ఉద్యమంలో అమరత్వం పొందిన వం దలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటామని చెప్పి మోసం చేశారని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మార్చి 11న ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ రైతు ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రజొన్న, పసుపు వ్యాపారులు సిండికేట్‌గా అవతారం ఎత్తి రైతులను అన్యాయం చేస్తున్నారు. కృత్రిమంగా ధర తగ్గించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కంజర భూమయ్య, భాస్కర్, సాయిరెడ్డి, రామకృష్ణ, గంగారం, రాజేశ్వర్, పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

సిరికొండ,మార్చి 8(ఆంధ్రజ్యోతి):న్యావనందిలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు దగ్ధమై ఆస్తినష్టం జరిగింది. గ్రామానికి చెందిన నర్సు ఇంటో శుక్రవారం అర్ధరాత్రి ఫ్రిడ్జి వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఫ్రిడ్జి, సోఫా, బెడ్, నిత్యవసర వస్తువులు, బట్టలతో పాటు రూ.40వేల నగదు కాలిపోయిందని ఇంటి యజమానులు తెలిపారు.ఘటన జరిగిన ఇంటిని సిరికొండ ఎంఆర్ఐ కె.గంగరాజం సంద ర్శించి పంచనామా చేశారు.ఆస్థినష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక పంపించారు.

## తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

● కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య

ధర్పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి):బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను బోధన్‌కు తరలిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తూ రూరల్ ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తే గట్టిగా సమాధానం ఇస్తామని అన్నారు. మొదట మాధవనగర్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఇంకా పూర్తికాలేదని మొదట దానిపై ఎంపీ, జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు దినేష్ దృష్టి సారించాలని హితవు పలికారు. రూరల్ నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను తెచ్చేందుకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సింగిల్ విండో చైర్మన్ మల్లికా ర్జున్, పుప్పాల సుభాష్, సురేందర్‌గౌడ్, చెలిమెల శ్రీనివాస్, అబ్దుల్ అమీ ద్, పోతరాజు, చక్రపాణి, కుమ్మరిగుండయ్యపాల్గొన్నారు.

## ధర్పల్లిలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు

ధర్పల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భగత్‌సింగ్ 94వ వర్థంతి సందర్భంగా ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్‌డివిజనల్ కార్యదర్శి బాలయ్య తెలిపారు. సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి అని యుక్త వయస్సులో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ఉరి కంభం ఎక్కిన భరతమాత ముద్దుబిడ్డ భగత్‌సింగ్ అని వారు పేర్కొన్నారు. ఈనెల 22, 23 తేదీలలో కబడ్డీ, వాలీబాల్, చెస్, పాటలపోటీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మల భూమేష్, ఎల్లయ్య, సంజీవ్, ప్రశాంత్, గంగాధర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

● నలుగురు దొంగల ముఠా అరెస్టు ● రూ.10లక్షల నగదు స్వాధీనం



సమావేశంలో మాట్లాడుతున్న నిజామాబాద్ ఏసీపీ రాజవెంకటరెడ్డి

ఖిల్లా,మార్చి 8(ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని నాల్గో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని బోర్గాం గ్రామంలో డిసెంబర్ 29న మధ్నాహ్నం స మయంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును బలవంతంగా లాక్కుని వెళ్లిన దుండగులను నా లుగవ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఏసీపీరాజవెంకటరెడ్డి తెలిపారు. వివరాలను ఆయన తన చాంబర్‌లో శనివారం విలేకరులకు వెల్లడించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేయగా దుండగులు మహారాష్ట్ర ధర్మాబాద్ ప్రస్తుత నివాసం బాసరకు చెందిన శేఖ్ ఇమ్రాన్, బాసర గ్రామానికి చెందిన శేఖ్ అర్బాస్,నాందేడ్‌కు చెందిన అమన్‌పటేల్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి మూడు బంగారు గొలుసులు, సుమారు 50గ్రాములు, ఒక పల్సర్‌బైక్ వాహనంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. వీరు వినాయక్‌నగర్‌లో గల అరేబియన్ మండి వద్ద అనుమానస్పదంగా ఉండగా అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరం అంగీకరించారన్నారు. వీరు ఆదిలాబాద్ జిల్లాతో పాటు వివిధ పోలీసు స్టేషన్లలో చైన్‌స్నాచింగ్ చేసినట్లు విచారణలో తేలిందన్నారు. వీరిపై మొత్తం ఎనిమిదికుపైగా కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ కేసును నగర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజు, నాల్గోటౌన్ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది చాకచక్యంగా దుండగులను పట్టుకున్నారని, వీరిని శాఖ పరంగా రివార్డు అందించనున్నట్లు చెప్పారు.

● జిల్లా కేంద్రంలోని పలు పోలీసు స్టేషన్లతో పాటు మూడో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డ నలుగురు వ్యక్తులను మూడో టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజవెంకటరెడ్డి తెలిపారు. వివరాలను ఆయన తన చాంబర్‌లో విలేకరులకు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో గల సాయిబాలాజీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో గుర్తు తెలియని దుండగులు తాళం ధ్వంసం చేసి లోనికి చొరబడి బీరువా లాకర్‌లో ఉన్న రూ. 10లక్షల నగదును అపహరించుకుని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేశారన్నారు. ఇందులో భాగంగానే శనివారం పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నమ్మకమైన సమాచారంపై శనివారం దుబ్బా బైపాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులు ఒక ఆటోలో వెళ్తుండగా తనిఖీ చేయగా వారు పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా వారిని పట్టుకుని విచారణ చేశారన్నారు. ఈ విచారణలో వారు నేరం అంగీకరించడంతో పాటు వారి వద్ద నుంచి రూ.10లక్షల 17వేల 250ల నగదును దొంగతనాలకు పాల్పడిన ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిల్లో సుమారు 40కు పైగా కేసులు ఉన్నట్లు తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన జిల్లా కేంద్రం దొడ్డికొమురయ్యకాలనీకి చెందిన శేఖ్‌సాదిక్, సురేకర్ ప్రకాష్, సయ్యద్ శాదుల్లా, సాయినాథ్‌విట్టల్‌లపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన నగర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సురేష్,రవీందర్, 3వ టౌన్ ఎస్ఐ హరిబాబు, సిబ్బందిని అభినందించారు.

# అమ్రాద్ తండాలో రేషన్‌షాప్ వద్ద ఘర్షణ

● ముగ్గురు అన్నదమ్ముళ్లపై కత్తితో దాడి
● ఒకరి పరిస్థితి విషమం



రాజునాయక్



శ్రీనివాస్‌నాయక్



జ్యోతిరాంనాయక్

మాక్లూర్, మార్చి8(ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్రాద్ తండాలో శనివారం నాడు రేషన్‌షాప్ వద్ద జరిగిన ఘర్షణలో ముగ్గురు అన్న దమ్ములు రాజునాయక్, శ్రీనివాస్‌నాయక్, జ్యోతి రాంనాయక్‌లపై కత్తితో దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలి సింది. పోలీసులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. అమ్రాద్ గ్రామంలో మలోత్ సునీత రేషన్‌దుకాణం నిర్వహిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన విక్రంసింగ్ అనే వ్యక్తి రేషన్ షాప్‌కు వచ్చి తనకు 50కిలోల బియ్యం ఇవ్వాలని సునీతతో గొడవకు దిగాడు. దీంతో సునీత తన భర్త అయిన జ్యోతిరాంనాయక్ సమాచారం పంపింది.దీంతో జ్యోతిరాంనాయక్ సోదరులైన రాజునాయక్, శ్రీనివాస్ నాయక్ వచ్చి విక్రం సింగ్‌తో గొడవకు దిగి విక్రంసింగ్‌ను చితకబాదారు. దీంతో తన సోదరుడైన భీం సింగ్‌కు సమాచారం అందించగా విక్రం సింగ్ సోదరుడు బీంసింగ్ ఘటన స్థలానికి చేరుకోగా రాజునాయక్, శ్రీనివాస్‌నాయక్‌తో పాటు జ్యోతిరాంనాయక్ ముగ్గురు కలిసి విక్రంసింగ్, బీంసింగ్‌లను చితకబాదారు. దీంతో గ్రామస్థులు సముదాయించి పంపించారు. ఆవేశంలో ఉన్న భీంసింగ్ ఇంటికి వెళ్ళి పదునైన కత్తిని తీసుకువచ్చి రాజునాయక్, శ్రీనివాస్‌నాయక్, జ్యోతిరాంనాయక్‌లపై దాడి చేశాడు. ముగ్గురు కత్తిపోట్లకు గురయాయరు. వీరిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా శ్రీనివాస్‌నాయక్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు గ్రామస్థులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు విక్రంసింగ్, బీంసింగ్‌లపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

### 'మహిళలపై జరుగుతున్న దాడులు,
## పరువు హత్యలపై పోరాడుదాం'

సిరికొండ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు, పరువు హత్యలకు వ్యతిరేకంగా పోరాడుదామని పీవోడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి మహిళా లోకానికి పిలుపునిచ్చారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి గోదావరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని గంటల తగ్గింపు కోసం, పని స్థలాల్లో కనీస వసతుల కోసం, మెరుగైన వేతనాలు కావాలని చికాగో నగరంలో జరిగిన పోరాటంలో వీరమరణం పొందారని దానికి సూచికగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. మహిళలపై అనేక రకాల దాడులు, పరువు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న పరిస్థితి నెలకొందని వీటికి వ్యతిరేకంగా మహిళలందరూ పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధపడాలని ఆమె కోరారు. ప్రభుత్వాలు నామమాత్రం చట్టాలు చేసి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందని అన్నారు. మహిళలపై అణచివేతకు హింసను పురిగొలి పే మనువాద భావాజాలానికి వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న దాడులకు హత్యలకు వ్యతిరేకంగా మహిళా లోకం నడుం భిగించాల్సిన అవసరం వచ్చిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, పీవోడ బ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెవ్వ, డివిజన్ అధ్యక్షురాలు పి.రమా, మండల కార్యదర్శి పుష్పలత, మాస్‌లైన్ డివిజన్ నాయకులు రమేష్, సునంద, పద్మ, మానస, దామోదర్, బాబన్న, సాయిరెడ్డి, గంగారెడ్డి, లావణ్య పాల్గొన్నారు.




రావుట్లలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి

## చికెన్ ధరలు



| రకం | : లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| సుగుణ (కిలో) | : రూ.150 | రూ.220 | రూ. 240 |
| వెన్‌కాబ్(కిలో) | : రూ.160 | రూ.230 | రూ. 250 |





## బంగారం ధరలు

| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
|---|---|---|
| రూ.88400 | రూ.81500 | రూ.990 |

## సినిమా గైడ్ నిజామాబాద్

**పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్**

స్క్రీన్-1 : చావా (తెలుగు) (10.00)
: కింగ్‌స్టన్ (1.20, 7.40)
: చావా (హిందీ) (4.20)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.40)

స్క్రీన్-2 : సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (10.15)
: చావా (హిందీ) (1.30, 10.50)
: శివంగి (4.50)
: చావా (తెలుగు) (7.30)

స్క్రీన్-3 : రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (10.25)
: చావా (తెలుగు) (1.35)
: మిక్కీ17 (ఇంగ్లీష్) (4.55, 7.50)
: కింగ్‌స్టన్ (10.45)

స్క్రీన్-4: నారి (10.35)
: మిక్కీ17 (ఇంగ్లీష్) (1.10)
: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (4.05, 10.30)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (తెలుగు) (7.20)

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..**

స్క్రీన్-1 : చావా (తెలుగు) (11.00, 1.45, 4.40, 10.30)
: చావా (హిందీ) (7.40)

స్క్రీన్-2 : సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (1.30, 7.30)
: నారి (4.40)
: రా రాజ (10.30)

స్క్రీన్-3 : జిగేల్ (11.00)
: కింగ్‌స్టన్ (1.30, 7.30)
: రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (1.30, 10.20)

దేవి : మజాకా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : రిటర్న్ ఆఫ్ ది డ్రాగెన్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : చావా (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్ : సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్